క్లుప్తంగా

50 నీటి తొట్టెల నిర్మాణం



పాలిచెర్లలో నీటి తొట్టెల నిర్మాణాలను పరిశీలిస్తున్న శిరీష

గూడూరురూరల్: పశువుల దాహార్తిని తీర్చేందుకు ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు మండలంలో 50 నీటితొట్టెలను నిర్మిస్తున్నట్లు ఆ ప్రాజెక్ట్ మేనేజర్ శిరీష తెలిపారు. మండలంలోని పాలిచెర్లలో నిర్మిస్తున్న నీటి తొట్టెలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఐసీఐసీఐ బ్యాంక్ నిధులతో ఈ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, ఫౌండేషన్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు మస్తానమ్మ, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

సైదాపురం: మండలంలోని పాలూరు, రామసాగరం గ్రామాల్లోని వరద బాధితులకు గురువారం ఆర్‌ఆర్‌డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఆసంస్థ నిర్వాహకులు గంగిరెడ్డి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మస్తానయ్య పాల్గొన్నారు.

చేపల సొసైటీల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు



చేప పిల్లలను వదులుతున్న జెడ్పీటీసీ, మత్స్యశాఖాధికారులు

చిల్లకూరు: చెరువుల్లో చేపలు పట్టుకుని ఆదాయం పొందే సొసైటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటును అందిస్తున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య అన్నారు. మండలంలోని ముత్యాలపాడు చెరువులో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఐదు లక్షల చేపల పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద అందించిన చేపల పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి రాయితీతో సొసైటీ సభ్యులకు అందజేస్తుందని తెలిపారు. ఈ చేప పిల్లలను జాగ్రత్తగా కాపాడుకుని అటు తరువాత పట్టుకుని సొసైటీ సభ్యులు ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. సొసైటీలోని సభ్యులంతా ఆదాయంను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ రాజేష్, ఎఫ్‌డీఓ రఘుబాబు, వెంకటరమణ, సొసైటీ చైర్మన్ పామంజి రాఘవయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

వెంకటగిరిరూరల్: సంక్షేమసారథిని మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 12 వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్ భానుప్రియ, విప్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు గోపాలకృష్ణ, కే కల్యాణి, ప్రభావతి, వహిదా, సీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా ఘనత సీఎం జగన్‌దే

రాపూరు: రాష్ట్రంలో పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గోనుపల్లెలో గురువారం నూతన సచివాలయ భవనం, రైతు భరోసాకేంద్రం, విలేజ్ హెల్త్ సెంటర్, జగనన్న పాలవెల్లువ, మహిళా డెయిరీ సహకారసంఘం భవనాలను ఆయన ప్రారంభించారు. నాయకులు మధుసూదన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పెంచలరెడ్డి, నారాయణమ్మ, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

గూడూరురూరల్: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. పట్టణంలోని మాలవ్యనగర్–2 సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ వినీష్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, శ్రీహరి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

కొలతలు కచ్చితంగా ఉండేలా చూడాలి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకంలో పని చేసే మేట్లు, కూలీలు చేసిన పనిలో కొలతలు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని ఎంపీడీఓ వెంకటసూర్యసాయి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని అన్ని పంచాయతీల్లో పని చేసే ఉపాధి మేట్లకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి పనిలో నూతన నిబంధనలు రావడంతో ప్రతి పనిని జాగ్రత్తగా చేయాల్సి ఉందన్నారు. ఎక్కడైన తేడా వస్తే సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీలు చేసే ప్రమాదం ఉందన్నారు. కూలీలు చేసిన ప్రతి పనిని ఖచ్చితంగా కొలతలు తీసి రికార్డు చేయాలని అన్నారు. ఏపీడీ వరప్రసాద్, ఏపీఓ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

175 స్థానాల్లో విజయమే లక్ష్యం





రాపూరు: గోనుపల్లెలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్ననేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, వెంకటగిరి రూరల్: సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో నేదురుమల్లి

- ఘనంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సైదాపురం(వెంకటగిరి): రాన్నున ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష మేరకు 175 అసెంబ్లీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దామని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని 12వ వార్డు టీటీడీ కల్యాణ మండపం రోడ్డులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్ సురేష్‌రెడ్డి, ఎన్ భానుప్రియ, జి ఢిల్లీబాబు, పీ ప్రసాద్‌రెడ్డి, సీ హరికృష్ణ, ఎల్ కోటేశ్వరరావు, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్లీన్ స్వీప్ తథ్యం

డక్కిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గాలు వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేయడం తథ్యం అని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. డక్కిలిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నేతలు రాజశేఖర్, జగన్‌మోహన్‌రెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, బీ కృష్ణ, డీ రవీంద్రారెడ్డి, ఎం నారాయణరెడ్డి, జీ శ్రీనివాసులు నాయుడు, కోటేశ్వరయ్య , కే వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

రాపూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గోనుపల్లెలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు బీ పట్టాభిరామిరెడ్డి, పీ మధుసూదన్‌రెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పెంచలరెడ్డి, నారాయణమ్మ, ఎస్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్‌డే సీఎం సార్..

సైదాపురం: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీనివాసులురాజు, జీ శివకుమార్, శారద, ప్రసాద్ రాజు, మాలకొండా రెడ్డి, ఎన్ రాంగోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, అనిల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లెలో..

డక్కిలి (బాలాయపల్లి): బాలాయపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీ కార్తీక్‌రెడ్డి అధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలెట బాబిచౌదిరి, వీ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



డక్కిలి: బాలాయపల్లె పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



సైదాపురం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రవికుమార్ యాదవ్

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



నాయుడుపేటలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: పట్టణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పలు చోట్ల అన్నదానాలు చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు షేక్ రఫీ, కే సుధాకర్‌రెడ్డి, టీ జనార్దన్‌రెడ్డి, కే ధనలక్ష్మి,టీ సుబ్రమణ్యంరెడ్డి, కే రాజారెడ్డి, కే మాధవరెడ్డి, జనార్దన్‌రెడ్డి , వీ లక్ష్మీనారాయణరెడ్డి, సీ కుమార్, జీ సిద్ధయ్య, ఓ రాధకిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నదానాలు

సూళ్లూరుపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సూళ్లూరుపేట బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కేక్ కట్ చేశారు. వైఎస్సార్, బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం చేశారు. నేతలు కే సత్యనారాయణరెడ్డి, ఎం సోమశేఖర్‌రెడ్డి, స్వామిరెడ్డి, జే వేణుయాదవ్, రామకృష్ణారెడ్డి, చిన్ని సత్యనారాయణ, పీ పద్మామిల్లన్, పీ ప్రభాకర్‌రెడ్డి, మునీష్‌రెడ్డి పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ..

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కే శేఖర్‌రెడ్డి, ఎం లక్ష్మమ్మ, ఎంఎం పద్మజ, మారెమ్మ, ఎం పాండురంగయాదవ్, కే తిరుపాల్, బుంగా చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

డీవీ సత్రంలో

దొరవారిసత్రం: మండలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని, పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కే సత్యనారాయణరెడ్డి, ఈ శ్రీనివాసులురెడ్డి, డీ గోపాల్‌రెడ్డి, రమేష్, ప్రసాద్ నాయుడు, శ్రీనివాసులరెడ్డి, మునస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, రహుల్‌రెడ్డి, రాధకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

తడలో..

తడ: మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ కే ఆర్ముగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని, వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కే సత్యనారాయణరెడ్డి, ఆర్కే సుందర్‌రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, మునీష్‌రెడ్డి, జయకుమార్‌రెడ్డి, మురుగన్, ప్రభాకర్‌రెడ్డి, వాసుమొదలియార్, నాగరాజారెడ్డి,రత్నం, రవిరెడ్డి, శశికుమార్ పాల్గొన్నారు.

ఓజిలిలో....

ఓజిలి: గ్రామంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీ హరనాథ్‌రెడ్డి, రవీంద్రరాజు, ప్రవీణ, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, సుబ్బారావుయాదవ్, దామోదర్‌రాజు, ఖాదర్‌బాషా, ప్రభాకర్‌రాజు పాల్గొన్నారు.

పెళ్లకూరులో

పెళ్లకూరు: మండల కేంద్రంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నన్నం ప్రిస్కిల్లా, ఓ వెంకటరత్నం , సుధారాణి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, లింగమనాయుడు, మోహన్, కృష్ణయ్య, మురళి, మాతయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిలివేటికి కేక్ తినిపిస్తున్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి



సూళ్లూరుపేట: బస్టాండ్ సెంటర్లో అన్నదానం చేస్తున్న నేతలు



సూళ్లూరుపేట: దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి



ఓజిలి: కేక్‌కట్ చేస్తున్న హరినాథ్‌రెడ్డి



పెళ్లకూరు: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం ఖాయం

గూడూరురూరల్ : వచ్చే ఎన్నికల్లో సంక్షేమసారథి అయిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మళ్లీ పట్టం కట్టడం ఖాయమని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవసేనమ్మ, కే మీరారెడ్డి, బీ విజయకుమార్, తదితరులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఎంపీపీ బూదూరు గురవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కట్‌చేసి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, శీనయ్య, రామకృష్ణ, సునీల్‌రెడ్డి, సతీష్‌రెడ్డికి తినిపించారు. వై నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనంతరం రక్తదానం చేశారు. కే మీరారెడ్డి దాతృత్వంతో రోగులకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. బీ వెంకటేశ్వర్లు, రమేష్ యాదవ్, అశోక్‌రెడ్డి, ప్రశాంత్, కే అశోక్, రాఘవరెడ్డి, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు. టవర్‌క్లాక్ వద్ద భారీ కేక్‌ను కట్‌చేశారు. ఎంపీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి, నాయకులు పెంచలరాజు, రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ పెంచలరావు పాల్గొన్నారు.

కోటలో..

కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కోట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. డీ అంజమ్మ, డీ కోటయ్య హనుమంతరెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డి,చేవూరు నాగేశ్వరరావు, పుట్టా నారాయణ, ఎన్ వినోద్‌కుమార్‌రెడ్డి, పీ సంపత్‌కుమార్‌రెడ్డి, రమణయ్య, మొబీన్, వెంకటరమణమ్మ, మధుసూదన్‌రెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. డానియేల్ చిల్డ్రన్ హోంలోని అనాథ పిల్లలకు పేర్నాటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. మందులు, అల్పాహారం అందించారు. పీ శ్యాం ప్రసాద్‌రెడ్డి, సుష్మిత పాల్గొన్నారు. తూర్పుకనుపూరులో లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సీ ఇంద్రసేనమ్మ, ఏ నాగమ్మ, డీ చంద్రశేఖరరెడ్డి, సాయిక్రిష్ణారెడ్డి, యూ ప్రసాద్‌గౌడ్, పీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. నెలబల్లిరెట్టపల్లిలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కేక్ కట్ చేశారు.అనంతరం క్రీడా మైదానం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.

వాకాడులో

వాకాడు: మండలంలో కే దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే పులేంజేరివారిపాళెంలో ప్రసాద్ దాతృత్వంతో 80 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.





గూడూరు రూరల్: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీమేరిగ మురళీధర్, వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



జగనన్న సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేస్తున్న నాయకులు



కోట: కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ అంజమ్మ, కోటయ్య



కోట: రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేస్తున్న వినోద్‌కుమార్‌రెడ్డి



చిల్లకూరు: నోట్ పుస్తకాలు అందుకున్న పిల్లలతో పేర్నాటి దంపతులు

వరి పొలాల పరిశీలన



వరి పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సైదాపురం: మండలంలోని రామసాగరం, కమ్మవారిపల్లెలో గురువారం వ్యవసాయాధికారులు వరి పొలాలను పరిశీలించారు. పురుగుల ఉధృతి నివారణపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు. తెగుళ్ల నివారణకు వేపనూనెను తప్పరిసరిగా వాడాలని, అలాగే పోటాషియం ఎరువులను కూడా విధిగా వాడాలని సూచించారు. వరిలో యాజమాన్యపు పద్ధతులపై సలహాలు, సూచనలు అందజేశారు. నత్రజని ఎరువులను మాత్రం తగ్గించాలని కోరారు. మోతాదులకు మించి వాడకూడదని సూచించారు. జింక్‌సల్ఫేట్‌ను ఎకరాకు 20 కిలోలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్సీ పీడీ శివన్నారాయణ, నెల్లూరు ఏడీఏ నందం శ్రీనివాసులు, శాస్త్రవేత్త కిరణ్‌కుమార్, ఏడీఏ మారుతీదేవి, ఏఓ హైమావతి, వ్యవసాయసహాయకులు పుష్ప, సాయి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



వెంకటగిరి రూరల్: ట్యాబ్ పంపిణీ చేస్తున్న భానుప్రియ



పెళ్లకూరు: ట్యాబ్ అందజేస్తున్న నన్నం ప్రిస్కిల్లా

సూళ్లూరుపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేశారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాల, మన్నారుపోలూరు జెడ్పీ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్‌లు అందజేశారు. ఎంఈఓ శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఎస్ సౌజన్య, కే జనార్దన్, ఎం రామకృష్ణారెడ్డి, జే వేణుయాదవ్, కే మురళీయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

గూడూరురూరల్ : పట్టణంలోని జెడ్పీ బాలుర హైస్కూలులో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, దేవసేనమ్మ అందజేశారు. డీవైఈఓ శివప్రకాష్‌రెడ్డి, ఎంఈఓలు సనత్‌కుమార్, కాంచన, రవూఫ్ పాల్గొన్నారు.

గోనుపల్లెలో..

రాపూరు: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గోనుపల్లెలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వం ఇచ్చే ఆస్తి చదువే నన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు: మండలంలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు వైఎస్సార్ సీపీ నేత శ్రీనివాసులురెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బీవీ రమణయ్య, రాజీవ్ రామిరెడ్డి, వెంకటయ్య, రమేష్‌రెడ్డి, లోకేష్ రెడ్డి, ధరణీరెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

వెంగమాంబపురంలో..

డక్కిలి (బాలాయపల్లె): వెంగమాంబపురం జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు వీ కార్తీక్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సుబ్బరాయులు నాయుడు, గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

జెడ్పీహైస్కూలులో..

దొరవారిసత్రం: జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులు ట్యాబ్‌లను గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఎంఈఓ కృష్ణయ్య, ఎంపీడీఓ రఘురామయ్య, నేతలు శ్రీనివాసులరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

డక్కిలిలో..

డక్కిలి: మండలంలోని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. రాజశేఖర్, జగన్‌మోహన్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలో జరిగి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, కౌన్సిలర్ ధనియాల రాధ, ఎంఈఓ బాబయ్య పాల్గొన్నారు. అలాగే కళవలపూడి జెడ్పీహైస్కూలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీ తనూజారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్, వెంకటరత్నంరాజు పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ కె ధనలక్ష్మి, కే రాజారెడ్డి, సీ కుమార్, పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, సర్పంచ్ టీ వాణి, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎంఈఓ శంకరయ్య, ఎంపీపీ సుధారాణి, అశోక్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో రామచంద్రయ్య, వార్డు సభ్యులు సుందరరాజ్ పాల్గొన్నారు.